మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి

సోమవారం 02 డిసెంబర్ 2024 పేజీలు 8

## బంగారు పథకం సాధించిన అడిషనల్ ఎస్పీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** బెంగళూరులో జరిగిన నవంబర్ 25 వ ఆల్ ఇండియా నేషనల్ పోలీస్ లాన్ టెన్నిస్ డబుల్స్ లో భాగంగా తెలంగాణ రాష్ట్రం నుండి పోటీలో పాల్గొన్న మల్టి జోన్-1, ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి నారాయణపేట జిల్లా అడిషనల్ ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్ లు లాన్ టెన్నిస్ ఫైనల్ లో స్వర్ణ పథకం సాధించడం జరిగింది. 50 ప్లేస్ లో తెలంగాణ జట్టుకు ఆంధ్ర ప్రదేశ్ జట్టు తో పోటీ పడగా ఫైనల్ లో విజయం సాధించారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

## - ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** కనీవినీ ఎరుగని రీతిలో రైతు పండుగకు శనివారం పెద్ద ఎత్తున విచ్చేసి సభను విజయవంతం చేసిన జిల్లా రైతాంగానికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, జిల్లా ప్రజానీకానికి, అధికారులకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలమూరు ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు.. రైతు పండుగ సభకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. సభకు తాము లక్ష మంది వస్తారనుకుంటే దానికి రెట్టింపు స్థాయిలో రైతాంగం సభకు హాజరవడం మా పట్ల రైతాంగానికి ఉన్న విశ్వసనీయత కు నిదర్శనం అన్నారు. ప్రతిపక్షాలు మా పట్ల ఎన్ని కుట్రపూరిత ప్రచారాలు చేసిన ప్రజానీకం ఆ ప్రచారాన్ని నమ్మలేదు. అని గతంలో ఏ సమావేశానికి రానంత రైతులు వచ్చి మా పార్టీకి, ముఖ్యమంత్రి కి మద్దతు తెలిపారు అన్నారు. గత ముఖ్య మంత్రులు ఎవ్వరూ కూడా పాలమూరు జిల్లాను పట్టించుకున్న పాపాన పోలేదు, పోలేదని అంతేకాకుండా కెసిఆర్ పాలమూరు ఎంపీగా గెలిచి అనంతరం ముఖ్యమంత్రి జిల్లాను పట్టించుకోలేదని విమర్శించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సంవత్సరానికి 20వేల కోట్లు 5 ఏళ్ల పాటు కేటాయిస్తామని ప్రకటించడం జిల్లా ప్రజలందరూ గర్వించాల్సిన అంశం అన్నారు. మాజీమంత్రి నిరంజన్ రెడ్డి సభను ఉద్దేశించి రైతులను బెదిరించే సభగా అభివర్ణించడం సిగ్గుచేటు, నిన్నటి సభతో నిరంజన్ రెడ్డి మతిభ్రమించింది మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. ఈ జిల్లాలో పుట్టి ఈ జిల్లాకే వెన్నుపోటు పొడిచేలా నిరంజన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు, జిల్లా అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి పై మరోసారి నిరంజన్ రెడ్డి అసత్య ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి జిల్లాకు లక్ష కోట్లు కేటాయిస్తామన్న ప్రకటనను స్వాగతించాల్సింది పోయి విమర్శించడం సహేతుకం కాదు అన్నారు. పాలమూరు పెట్టిన భిక్షతోనే ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కంటే ముందు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని, కానీ వలసల జిల్లా పాలమూరులో పాలమూరు-రంగారెడ్డినీ ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అలసత్వం, నిర్లక్ష్యంపై బిఆర్ఎస్ పార్టీ జిల్లా ప్రజానీకానికి వివరణ ఇవ్వాలన్నారు. ఉమ్మడి జిల్లాలో 14 అసెంబ్లీ సీట్లు గాను 12 చోట్ల కాంగ్రెస్ గెలిపించి మా పార్టీకి అండగా నిలిచారని బిఆర్ఎస్ పార్టీకి కర్ర కాల్చి వాత పెట్టిన బుద్ధి రాలేదు అన్నారు. వ్యవసాయ మంత్రిగా ఉండి నిరంజన్ రెడ్డి జిల్లాకు చేసింది ఏమి లేదు - ముఖ్యమంత్రి ని విమర్శించే స్థాయి, అర్హత నిరంజన్ రెడ్డికి లేదు అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆగిపోయిన కోయిల్ సాగర్, నెట్టెంపాడు,భీమా లాంటి పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తూనే నారాయణ పేట్ - కొడంగల్ ఎత్తిపోతల పథకానికి నాంది పలికామన్నారు. జిల్లా కు చెందిన ప్రతిపక్ష నాయకులు ముఖ్యమంత్రి ప్రకటనను రాజకీయాలకు అతీతంగా స్వాగతించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్ ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరసింహారెడ్డి, సిరాజ్ ఖాద్రి, బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ లో రైతు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రైతన్నలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ,కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ...అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రూపాయల మేరకు రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలోనే ఏదైనా రాష్ట్రం ఉందంటే అది తెలంగాణ ప్రజా ప్రభుత్వం మాత్రమేనని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా పాలన %-% ప్రజా విజయోత్సవాలలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో మూడు రోజులపాటు జరిగిన రైతు పండుగ ముగింపు కార్యక్రమంలో రైతన్నలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్గ సహచరులు, సలహాదారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. దాదాపు 18 వేల కోట్ల రూపాయలతో 22 లక్షల రైతు కుటుంబాలకు ఇప్పటికే రుణమాఫీ చేయగా, తాజాగా ఈ వేదిక నుంచి మరో 3,13,897 మంది రైతు కుటుంబాలకు రుణ మాఫీ చేస్తూ అందుకు అవసరమైన 2747.67 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి విడుదల చేశారు.తాజాగా విడుదల చేసిన నిధులతో రాష్ట్రంలో మొత్తంగా 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల మేరకు రుణమాఫీ జరిగింది. ఈ నిధులను విడుదల చేయడంతో పాటు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం వర్చువల్ గా ప్రారంభించారు.అలాగే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మహిళా సమాఖ్య కోసం 255 కోట్ల రూపాయలను విడుదల చేశారు. ఇప్పటివరకు చరిత్రలో ఎప్పుడూ లేనంతగా,ఏ రాష్ట్రం ఉత్పత్తి చేయనంతగా 66 లక్షల ఎకరాల్లో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి రికార్డు సృష్టించినం.రైతే రాజు అని ప్రభుత్వం రైతన్నలకు రుణమాఫీ చేయడంతో పాటు వరి వేస్తే ఉరి వేసుకున్నట్టే అన్న పరిస్థితుల నుంచి రికార్డు స్థాయిలో ఉత్పత్తి సాధించడమే కాకుండా ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఏమన్నారు. ప్రభుత్వం పై బురదజల్లే పని మానుకొని ప్రాంతానికి అభివృద్ధి కొరకై సూచనలు సలహాలు ఇవ్వాలని ప్రతిపక్ష పార్టీలను కోరడం జరిగింది, మాగనూరు హై స్కూల్ లో జరిగిన మధ్యాహ్నం భోజనం లో జరిగినటువంటి అవకతవకలను కారకులైన వారిని వెంటనే గుర్తించి కుట్రను చేదించి దోషులను సమాజం ముందుకు తీసుకొస్తాం అని ఎమ్మెల్యే అన్నారు.ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## శివనామ స్మరణతో మార్మోగిన జోగులాంబ దేవి ఆలయాలు

**- కార్తిక చివరి రోజు వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**- జోగులాంబ దేవి బాలబ్రహ్మేశ్వర స్వామి కళ్యాణోత్సవం**



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** నెల రోజులపాటు అంగరంగ వైభవంగా కార్తిక దీపాలను భక్తులు వెలిగించి 5వ శక్తి పీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి వార్ల ఆశీస్సులను భక్తులు పొందారు. నేడు కార్తీక మాసాలలో చివరి రోజు అమావాస్య కావడంతో ఐదవ శక్తిపీఠం జోగులాంబ దేవి దక్షిణ కాశీగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో వివిధ దూర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు ఉదయం తెల్లవారుజామునుండే తరలివచ్చి తుంగభద్ర నదులు పుణ్యస్నానాలు ఆచరించి నదికి కార్తీకదీపం వెలిగించి అమ్మవారి స్వామివారి ఆశీస్సులను భక్తులు పొందారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఏకైక శక్తిపీఠంగా వీరాజీలుతున్న జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి వార్ల దర్శనమును చేసుకోవడం ఎంతో పుణ్యఫలం గా భక్తులు భావిస్తున్నారు. జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి వాళ్లను దర్శించుకుంటే తాము అనుకున్న కోరికలు నెరవేరుతాయని భక్తుల యొక్క నమ్మకం. ఉదయం తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామివారి అమ్మవారి దర్శనం చేసుకోవడానికి గంటల తరబడి నిలబడి దర్శించుకున్నారు. దక్షిణ కాశిగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో శివనామస్మరణంతో భక్తులు ఓం నమశ్శివాయ అంటూ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను దర్శించుకోవడం ఈ ప్రాంతంలో వెలసిన బాల బ్రహ్మేశ్వరుడు నిజరూప దర్శనమును భక్తులు కనులారా చూసి స్వామివారికి తాము అనుకున్న కోరికలు నెరవేర్చాలని భక్తులు దర్శించుకోవడం వారు చేసుకున్న పూర్వజన్మ సుకృతం అని చెప్పవచ్చు. 9 నవబ్రహ్మ ఆలయాలలో బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో వెలసిన స్వామి వారు భక్తులు దర్శించుకునే సౌభాగ్యం కల్పించినందుకు భక్తులు ఎంతో విశిష్ట భక్తితో భక్తులకు వరాలిచ్చే దేవుడుగా మరియు జోగులాంబ దేవి వార్లను దర్శించుకుంటే వరాలు ఇచ్చే తల్లిగా భక్తులు అమ్మవారిని స్వామివారిని దర్శించుకోవడం ఎంత విశిష్టమైనది. నెలరోజులపాటు కార్తీకమాసాలలో ఆంధ్రప్రదేశ్ కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి ఈ పుణ్యక్షేత్రంలో వెలసిన జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. **స్వామివారి అమ్మవారి కళ్యాణోత్సవం:** కార్తీక మాసాలలో చివరి రోజు ఆదివారం అమావాస్య కావడంతో అయిదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో అమ్మవారి స్వామివారి కళ్యాణోత్సవమును ఆలయ అర్చకులు వేదమంత్రాలతో భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఒకవైపు జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి కళ్యాణోత్సవం అర్చకులు వేదమంత్రాలతో నిర్వహిస్తుండగా మరోవైపు భక్తులు మేము అనుకున్న కోరికలు నెరవేర్చాలని స్వామివారిని అమ్మవారిని భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించుకున్నారు. ఆలయ ఈవో పురేందర్ కుమార్ పాలకమండలి చైర్మన్ కొంకల నాగేశ్వర్రెడ్డి పాలకమండలి సభ్యులు ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అమ్మవారిని స్వామి వారిని దర్శించుకునే విధంగా అన్ని వసతులను కల్పించడంలో నిమగ్నమయ్యారు. అలాగే ఆదివారం కార్తీకమాసం సెలవు దినం కావడంతో వేలాదిగా తరలివచ్చిన భక్తులు వాహనాలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలంపూర్ సీఐ రవిబాబు ఎస్ఐ వెంకటస్వామి తన పోలీస్ బందోబస్తుతో పార్కింగ్లలో వాహనాలు నిలిచే విధంగా భక్తులకు పలు సూచనలను సలహాలను అందజేసి భక్తులు ఆలయాలు స్వామి వారిని అమ్మవారిని దర్శించుకున్న విధంగా ఏర్పాట్లను చేయడం చాలా అభినందనీయమని భక్తులు పోలీస్ సిబ్బందిని అభినందించారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
02 డిసెంబర్ 2024

## సింహగర్జన సభకు బయలు దేరిన మాలలు.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మాలల హక్కుల సాధన కోసం సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో ఆదివారం నిర్వహించిన మాలల సింహగర్జన సభకు కల్వకుర్తి నుండి మాలలు భారీగా బయలుదేరి వెళ్లారు. ఈ



సందర్భంగా పట్టణంలోని గచ్చు బావి నుండి పాలమూరు చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంబల సుధాకర్ మాట్లాడుతూ సంఘటితంతోనే హక్కులు సాధించుకోగలుగుతామన్నారు. రాష్ట్రంలో ఉన్న 30 లక్షల మంది మాలల సత్తా చాటాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి వెంకటేష్, నాయకులు రాం పర్వతాలు, బంగారయ్య, చెన్నకేశవులు, కూన స్కైలాబ్, పంబల్ల చంద్రశేఖర్, చింత రవి, గోరటి శంకర్, సామ బాలయ్య, నరేందర్, రావుల శ్రీనివాసులు, మురళి, రామకృష్ణ, స్వామినాథ్, కుమార్, పరమేష్, శ్రీధర్, మధు, శ్రీను తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ను కలిసిన మంత్రి దానసరి అనసూయ సీతక్క.

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి దానసరి అనసూయ సీతక్క శనివారం రాత్రి శ్రీశైలం దైవదర్శనం కు వెళ్తున్న



సందర్భంగా అచ్చంపేట పట్టణంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ స్వగృహానికి వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి సీతక్క కు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు జిల్లా గ్రంధాల చైర్మన్ రాజేందర్, ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి, కౌన్సిలర్ సునీత శ్రీనివాసరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం, డైరెక్టర్లు పవన్, వెంకటేష్,గణేష్,శివ తదితరులు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు.

## మాలల సింహగర్జనకు అచ్చంపేట నియోజకవర్గం నుండి తరలి వెళ్లిన నేతలు ఉద్యోగ సంఘం నాయకులు.

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** హైద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ ఆదివారం నిర్వహించే మాలల సింహ గర్జన బహిరంగ సభ కు అచ్చంపేట నియోజకవర్గంలోని అచ్చంపేట ,అమ్రాబాద్, లింగాల,చరగొండ, బాల్మూర్, ఉప్పుంతల, వంగుర్



పదరా, మండల నుండి మాల సంఘం ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళుతున్నట్లు. మాల ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు కే. ఆంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జై మాల అంటూ నినాదాలు చేశారు. దాదాపు 300 వందల వాహనుల లో తరలీ వెళుతున్నట్లు వారు తెలిపారు. మాల మహానాడు రాష్ట్ర నాయకులు కుంద మల్లికార్జున్,బాలస్వామి,రవీందర్,జీవన్,జనార్ధన్ ఉన్నారు.

## బాధితుని కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని రేకుల గడ్డ కాలనీకి చెందిన బత్తుల రాములు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఆర్థిక



సాయం కింద వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న వెంకటయ్య మేస్త్రి బాలయ్య కొంపల్లి కృష్ణయ్య నాగరాజు కొంకాళి వెంకటేష్ శ్రీశైలం గొల్ల పుల్లయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

## కురువపురంలో శ్రీ దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న మదనాపురం అయ్యప్ప స్వాములు

**మదనాపురం మేజర్ న్యూస్ :** తెలంగాణ కర్ణాటక సరిహద్దున కృష్ణా నది తీరాన తెలిసిన శ్రీపాద శ్రీ వల్లభుని కార్తీక మాసం చివరి అమావాస్య రోజు కావడంతో భక్తుల



తాకిడి ఎక్కువయింది దత్తాత్రేయ దర్శించుకోవడానికి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మదనాపురం మండలం అయ్యప్ప స్వాములుపాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి - ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారంలోకి వచ్చాక సంవత్సర కాలంగా విద్యారంగ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నదని మండల విద్యాధికారి సి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాలు తొమ్మిది రోజుల సంబరాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం మొదటి రోజు ఎడ్యుకేషన్ డే కార్యక్రమం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంనందు మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలకు చెందిన విద్యార్థులకు "పునరుత్పాదక శక్తి వనరులు" అనే అంశంపై 8,9,10 వ తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేసినట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పాఠశాలలకు మౌలిక వసతులు, ఉచిత విద్యుత్తు, ఉపాధ్యాయుల ప్రమోషన్లు, నూతన ఉపాధ్యాయుల నియామకము, జాబ్ క్యాలెండర్, స్కిల్ యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు, మాదకద్రవ్యాల కట్టడి, కొలువుల పండుగ ,విద్యార్థుల డైట్ కాస్మొటిక్ ఛార్జీలు పెంపు, మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు ప్రతినెలా చెల్లింపు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి తో పాటు సి అర్ పి లు ఎల్ల గౌడ్ , వెంకటేష్ మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం వికటించి మహిళ మృతి

### - ఆసుపత్రి ముందు కుటుంబ సభ్యుల నిరసన






**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఒక ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స నిర్వహిస్తుండగా మహిళ మృతి చెందింది. ఈ సంఘటనకు వైద్యుల నిర్లక్ష్యమే కారణం అంటూ ఆమె కుటుంబ సభ్యులు ఆదివారం ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు. ఇందుకు సంబంధించి బాధితురాలి కుటుంబ సభ్యుల కథనం మేరకు.. అయిజ పట్టణానికి చెందిన కవిత(30) అనే మహిళకు ముక్కులో శ్వాశ ఆడకపోవడతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ఈ నెల 26న సంప్రదించారు. ప్రభుత్వ ఆసుపత్తిలో ఆమెకు చికిత్స చేసేందుకు సదుపాయాలు, సౌకర్యాలు లేవని తెలిపారు. పట్టణంలోని శివ బాలాజీ ఆసుపత్తిలో చేరాలని అక్కడ ఉన్న వైద్య సిబ్బంది సూచించారన్నారు. వారి సూచన మేరకు శివ బాలాజీ ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం ఈ నెల 28న ముక్కుకు శాస్త్ర చికిత్స నిర్వహించేందుకు మత్తు ఇంజెక్షన్ ఇచ్చారు. ఈ సమయంలో సదరు మహిళకు ఫైట్స్ రావడంతో ఆరోగ్య పతిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తీసుకెళ్లాలని సూచించారు. కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మహిళ మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మహిళ మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆసుపత్రి ముందు పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. తమకు న్యాయం చేయాలని ఆందోళన వ్యక్తం చేశారు.

## కార్తీక మాస అమావాస్య ప్రత్యేక పూజలు



**అమరచింత, మేజర్ న్యూస్:** కార్తీక మాస అమావాస్య ఆదివారం పురస్కరించుకొని అమరచింత మండల కేంద్రంలోని శ్రీ శివ చౌడేశ్వరి ఆలయంలో చేనేత పారిశ్రామికవేత్త, ఆలయ ధర్మకర్త మహంకాళి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రతినెల అమావాస్య సందర్భంగా ఆలయంలో భక్తులకు అన్నదానం కావిస్తున్నారు. అమావాస్య ఆదివారం వచ్చిన నేపథ్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయంలో పూజలను నిర్వహించారు. అలాగే అయ్యప్ప స్వామి మాల ధరించిన స్వాములు ఆలయంలో ప్రత్యేక పూజలను చేశారు. భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి మాకం నరసింహులు, కమలాకర్ గౌడ్, రమేష్ స్వామి, రాజశేఖర్ స్వామి, ఆలయ కమిటీ నిర్వాహకులు మాజీ ఎంపిటిసి మహంకాల విష్ణు, మహంకాల ఎల్లప్ప, మహంకాల సత్యనారాయణ, తిరుమల శ్రీనివాసులు, వెంకటేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన వ్యాసరచన పోటీలు




**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల నుంచి ఆరవ తరగతి నుండి పదవ తరగతి చదివే విద్యార్థులకు వ్యాసరచన పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్ పాఠశాలలో మండల విద్యాధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు శివాని కేజీబీవీ, అనిల్ జడ్పీహెచ్ఎస్ మార్లబీడు ఐశ్వర్య కేజీబీవీ ధరూరు మండల విద్యార్థులకు ఎంఈఓ పి.రవీంద్రబాబు మరియు డిసిఈబి సెక్రటరీ పి.ప్రతాపరెడ్డి జిహెచ్ఎం చేతుల మీద విద్యార్థులకు ప్రశంస పత్రాలను బహుమతులను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు సిఆర్పిలు విద్యార్థులు పాల్గొన్నారు.

## శివాలయం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక మాసం అమావాస్య ప్రత్యేక పూజలు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నీలహల్లి గ్రామంలో కార్తీకమాసం ప్రారంభం నుంచి శివ భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో శివాలయం, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాల్లో పూజలు చేశారు. నేడు కార్తీక మాసం చివరి రోజు ఆదివారం అమావాస్య కావడంతో శివాలయంలో గణపతి పూజ ,అభిషేకం, బిల్వ పత్రాలతో పుష్పార్చన, దీప ధూప నైవేద్యాలు ఆ మహా పరమేశ్వరునికి సమర్పించి. ఎంతో మనస్ఫూర్తిగా ఆరాధించి మహాశివుని ఆశీస్సులు పొందారు. తదనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి దేవాలయం పూజారి చిన్న వీరన్న , గుడిసె వీరన్న,రాము, చంద్రశేఖర్, చిన్నారెడ్డి, రంగస్వామి, గోపాల్, శివప్ప, వీరేష్ , రాజు, చంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం మధ్యహ్నం 2-30 గంటలకు విద్యార్థులకు మండలస్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా విద్యయే ప్రగతికి తొలిమెట్టు అనే కార్యక్రమం ద్వారా పునరుద్ధించదగిన శక్తి వనరులు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించామని అన్నారు.అనంతరం వ్యానరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గెలుపొందిన వారిలో 1. వ బహుమతి అమర్నాథ్ ( జిల్లా పలిషత్ బాలుర ఉన్నత పాఠశాల) 2.వ బహుమతి కార్తిక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సింధనూర్ 3.వ బహుమతి శైలజ కస్తూరిబా ఉన్నత పాఠశాల అయిజ, విద్యార్థులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సింధనూరు ఎన్ఏపిసి హెచ్.ఎం భద్రయ్య, తిమ్మప్ప, వెంకటస్వామి, ఎమ్మార్సి సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమము కాపాడాలిలి
## సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్



**మాగనూరు మేజర్ న్యూస్ :** భవన నిర్మాణ కార్మికులకు అందించే సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పవద్దని పెండింగ్లో ఉన్న క్లెయిమ్లలకు వెంటనే నిధులు విడుదల చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్రామ్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పుంజనూర్ ఆంజనేయులు డిమాండ్ చేసారు.మాగనూరు మండల కేంద్రంలో జరిగిన మేస్త్రీల సంఘం నాయకుల ఆదివారం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు తెలంగాణ భవన సంక్షేమ బోర్డు ద్వార గుర్తుంపు కార్డులు కార్మిక అధికారులు అందజేయాలన్నారు. సరైన సమయంలో కార్డు లు రెన్వాల్ చేయక బోర్డు ద్వార అందే ప్రయోజనం పొందడం లేదన్నారు. కార్మికుల కార్డులు ప్రభుత్వమే రేన్వాల్ చేయాలని డిమాండ్ చేసారు. వలసలు వెళ్లి పని చేస్తు ప్రమాదవశాత్తు మరణిస్తున్న భవన నిర్మాణ కార్మికులకు కార్డు తో సంబంధం లేకుండా బాధిత కుటుంబాలకు సహాయం అందివ్వాలని డిమాండ్ చేసారు.ఈ సమావేశంలో మేస్త్రీ ల సంఘం నాయకులు కొల్పూర్ నర్సిములు,కుమ్మరి మారెప్ప,బాల్దాస్ రమేష్, బోయరవి,ఒంటెల్ వెంకటయ్య, దాసరి వీరేష్,కోనింటి మల్లేష్,దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రగ్బీ పోటీలలో బంగారు పతకం సాధించిన కొండాపురం గురుకుల విద్యార్థి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమైక్య రబ్బి 14 సంవత్సరాలలోపు బాల బాలికల పోటీలలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా బాలుర జట్టు తరఫున పాల్గొన్న స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో చదువుతున్న శివ అత్యంత ప్రతిభ కనబరిచి మహబూబ్నగర్ జిల్లా జట్టుకు మొదటి బహుమతి బంగారు పతకం సాధించాడని ప్రిన్సిపల్ రాజారాం తెలిపారు వీరు ఎంపికల పట్ల పాఠశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ సాంబయ్య నాయక్ పీడి డాక్టర్ రామ్మోహన్ పీఈటి ఆంజనేయులు ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు తెలంగాణ ఉద్యమ మలిదశ అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమ మలిదశ అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో మండల ముదిరాజ్ నాయకులు ఘనంగా నివాళ్లు అర్పించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మండల ముదిరాజ్ అధ్యక్షుడు మొగుళప్ప, గడ్డి మున్కన్ పల్లి తాజా మాజీ సర్పంచ్ సుభాష్,ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వన్నాడోళ్ళ చంద్రకాంత్ , మాజీ ఉప సర్పంచ్ చాపలి శ్రీనివాస్ నీలి వెంకట్రాములు, మండల ముదిరాజ్ ఉపాధ్యక్షుడు జల్లప్ప, మండల ముదిరాజ్ యుత్ ప్రెసిడెంట్ ఉల్లిగుండం వెంకటేష్ మరియు ముదిరాజ్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## మాలల సింహగర్జన సభకు వెళ్లిన నాయకులు



మక్తల్ మేజర్ న్యూస్ : ఆదివారం సికింద్రాబాద్ లోని పరెడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహ గర్జన సభకు పట్టణ కేంద్రం నుండి మాలలు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. వెళ్లిన వాళ్లలో మక్తల్ మహానాడు అధ్యక్షుడు బండారి బాలు,బండారి ఆనంద్, బండారి చెన్నప్ప, రవి బండారి ఉపేందర్,బండారి రవి, బండారి కొత్త మాల రాజు, బండారి కొత్త మాలే చెన్నప్ప, మహాదేవ్, బ్యాగరి వెంకటేష్ బ్యాగరి నరసింహ నిఖిల్ బైని, బైని వెంకటేష్, బసప్ప, నరసింహ, కొప్పుల ఉదయ్,అరవింద్, నాని బండారి,కొలిమి శ్రీహరి,బండారి వెంకటేష్,అలియాస్ లెజెండ్, పుట్ట ఉదయ్ కుమార్, బేకరీ నరసింహ తదితరులు వెళ్లారు.

## పేట మార్కెట్ లో వరి కొనుగోలు ఉండదు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ :** నారాయణపేట మార్కెట్ లో డిసెంబర్ 2న సోమవారం వరి కొనుగొలు ఉండదని మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.సదాశివ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు నేడు కందుల వ్యాపారం మాత్రమే జరుగుతుం దన్నారు.వడ్ల వ్యాపారం ఒక రోజు తూఫాను వచ్చే అవకాశం ఉన్నందున నిలిపివేయడం జరిగిందనీ తెలిపారు. రైతు లు గమనించి సహకరించాలని కోరారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం ఉత్సాహం గా 2 కే రన్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆరోగ్యమే మహాభాగ్యం 2 కే రన్ నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తికానున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయో త్సవాల సంబరాల సందర్భంగా మొదటి రోజు ఆదివారం జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం గ్రౌండ్ లో క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కే రన్ ను డీ వై ఎస్ ఓ వెంకటేశ్ ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో జెండా ఊపి ప్రారంభించారు. మినీ స్టేడియం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగిన 2కే రన్ లో వ్యాయామ ఉపాధ్యాయులు, కళాశాల విద్యార్థులు,వాకర్స్, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డి వై ఎస్ ఓ వెంకటేష్ మాట్లాడుతూ. ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకే కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొ న్నారు. ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని, శ్రద్ధ వహించా లని, ఇలాంటి రన్స్ పెట్టడం వల్ల ముఖ్యంగా యువత, వయోవృద్ధులకు అత్యంత సహాయకరంగా ఉంటుంద నన్నారు ప్రతీ ఒక్కరికి ఉదయం పూట నడక, రన్నింగ్ లాంటివి అవసరమన్నారు.

# రైతు భరోసా కు- భరోసా ఇవ్వని ముఖ్యమంత్రి రేవంత్



**- ఇంకా 50 శాతం మందికి రుణమాఫీ కాలేదు**

**- రైతులను ముంచిన ప్రభుత్వం మనుగడ అసాధ్యం**

**నారాయణపేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ రైతు సదస్సులో రైతు భరోసా గురించి రైతులకు ఏ భరోసా ఇవ్వలేదని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం(ఎ ఐ పి కె స్ )జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి మండిపడ్డారు పూర్తిస్థాయి రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వకుండా రైతులు పండుగ ఎలా చేసుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మహబూబ్ నగర్ లో ఏర్పాటుచేసిన రైతు (సదస్సు )పండగ సభకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్నగర్ జిల్లాకు వరాల జల్లు కురిపిస్తాడు అనుకున్న రైతుల, ప్రజల ఆశలను నిరాశపరిచారన్నారు. సభకు ముఖ్యమంత్రి హాజరవుతున్నాడు అనగానే రైతులు యాసంగి పెట్టుబడికి డోఖా లేదనుకున్నారు. ముక్యంగా రైతులకు రైతు భరోసా నిధుల విడుదల పై ముఖ్యమంత్రి నోట రైతు భరోసా మాట ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసిన రైతన్న రేవంతన్న నోటా ఆ ప్రకటన రాకపోవడంతో భహిరంగా సభలో ఉన్న రైతులు తీవ్రమైన నిరాశ నిస్పృహలకు గురైయ్యారు యాసంగి పెట్టుబడి ఎలా అని దిగులుచెందారన్నారు . ఋణ మాఫికి సంబంధించి రాష్ట్రవ్యాప్తముగా దాదాపు 20లక్షల మందికి 2లక్షల రు,ల అప్పు కల్గినవారు ఉంటే మొత్తం మాఫి చేయకుండా సాంకేతిక కారణాలతో ఆగిపోయిన 3లక్షల పైచిలుకురైతులకు మాత్రమే మాఫీ చేసిచేతులుదులుపుకోవడంమైంది. పూర్తిస్థాయిలో ఋణ మాఫీ, రైతుభరోసా ఇవ్వకుండా రైతులు పండగ ఎలా చేసుకుంటారని ప్రశ్నించారు.

# రాష్ట్రస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లాస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు మక్తల్ విద్యార్థులు ఎంపికయ్యారు.పాలమూరు జిల్లా కేంద్రంలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలలో మక్తల్ విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి గెలుపొంది బహుమతులు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. శిశు స్థాయిలో హర్షవర్ధన్ రెండవ తరగతి శ్రీ సరస్వతి శిశుమందిర్ మక్తల్ విద్యార్థి పాల్గొని జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి, ప్రశంసా పత్రాన్ని, ఉన్నత స్థాయి విభాగంలో యు.మల్లేష్ సాగర్ ఎనిమిదవ తరగతి సాయి జ్యోతి ఉన్నత పాఠశాల మక్తల్ విద్యార్థి పాల్గొని జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి, ప్రశంసా పత్రాన్ని, కళాశాల స్థాయి విభాగంలో హరి కుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల రెండవ సంవత్సరం యం.పి.సి విద్యార్థి జిల్లాస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలలో పాల్గొని ప్రథమ బహుమతి,ప్రశంసా పత్రాన్ని, జిల్లా అధ్యక్షులు మద్ది యాదిరెడ్డి,కొత్త హనుమంతు, రామకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు.ప్రాథమిక స్థాయి విభాగంలో నవిత ఐదవ తరగతి శ్రీ సరస్వతి శిశు మందిర్ మక్తల్ విద్యార్థి, డి. భార్గవి ఏడవ తరగతి శ్రీ శిశు మందిర్ మక్తల్ విద్యార్థి, మాగనూరు మండలము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడ్వాట్ గ్రామానికి చెందిన రజిత ఏడవ తరగతి విద్యార్థిని పాల్గొని ప్రోత్సాహక బహుమతులు, అందుకున్నారు. కళాశాల స్థాయి విభాగంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మక్తల్ విద్యార్థి హరి కుమార్ ప్రథమ స్థానంలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా స్థాయి భవద్గీత కంఠస్థ పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరచి గెలుపొంది బహుమతులు అందుకున్న విద్యార్థులు అందరినీ పడమటి ఆంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త పి ప్రాణేశాచారి, విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి వి. భీమ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వాకిటి భీమన్న, పట్టణ కార్యదర్శి మల్లికార్జునరావు, భజరంగదళ్ ప్రఖండ ప్రముఖ్ బి.రాహుల్ , నాగరాజు, నరేష్ కుమార్, మూర్తి, అక్షయ్, శ్రీనివాసులు, రవీందర్ రెడ్డి,మల్లయ్య,సురేష్ కుమార్, రాఘవేందర్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# నేడు పేటకు గుమ్మడి నర్సయ్య రాక



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రానికి ఇల్లెందు మాజీ శాసనసభ్యులు (5 సార్లు ఎమ్మెల్యే) గుమ్మడి నరసయ్య వస్తున్నారు. ఉదయం 12 గంటలకు నారాయణపేట మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామంలో , మధ్యాహ్నం రెండు గంటలకు నారాయణపేట టౌన్ లో సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొంటారు. అదేవిధంగా దామరగిద్ద మండలం ఉడుమల్ గిద్ద గ్రామంలో సాయంత్రం 6 గంటలకు షహీద్ భగత్ సింగ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం లో పాల్గొని అదే రకంగా సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, హన్వేష్ చారి, జిల్లా కార్యదర్శి బి రాము, డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, కాలేశ్వర్ అడ్వకేట్ , సలీం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు,పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ప్రదీప్, పీడీఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ, సబ్ డివిజన్ కార్యదర్శి కొండ నరసింహులు, ఇతర ప్రజాసంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారు. అరుణోదయ కళాకారుల కళారూపాలు ఉంటాయి. ఇట్టి కార్యక్రమాలకు నారాయణపేట జిల్లా మాస్ లైన్ పార్టీ కార్యకర్తలు ప్రజా సంఘాల కార్యకర్తలు పాల్గొనాలని వారు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# తెలంగాణ సాధనలో పోలీస్ కిష్టన్న త్యాగం మరువలేనిది



**కోస్గి మేజర్ న్యూస్:** మలిదశ తెలంగాణ ఉద్యమంలో పోలీస్ కిష్టయ్య త్యాగం మరువలేనిదని ముదిరాజ్ సంఘము నాయకులు అన్నారు.ఆదివారం పోలీస్ కిష్టన్న 15వ వర్ధంతి సందర్భంగా శివాజీ చౌరస్తాలో ముదిరాజ్ సంఘము ఆధ్వర్యంలో పోలీస్ కిష్టన్న చిత్ర పటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో పోలీసు కిష్టన్న తెలంగాణ సాధన కోసం బలిదానం చేసుకున్న త్యాగదనుడని ఆయన త్యాగాన్ని కొనియాడారు. కిష్టన్న ముదిరాజ్ కులంలో పుట్టిన ఆణిముత్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా ముదిరాజ్ సంఘము అధ్యక్షులు సందరిగారి వేణుగోపాల్ ముదిరాజ్, కోస్గి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తుడుం శ్రీనివాస్ ముదిరాజ్, కోస్గి పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వలుపటి అనంతయ్య ముదిరాజ్, మండల ముదిరాజ్ సంఘం నాయకులు కోటగడ్డ వెంకటయ్య, కూంద్రు నర్సింలు ముదిరాజ్, టైటాన్ వెంకట్ ముదిరాజ్, అరుణ్, ముదిరాజ్ అంజి ముదిరాజ్, బద్రి ముదిరాజ్, తిరుపతి ముదిరాజ్, వెంకటయ్య ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ కే సమాజ్ ఆధ్వర్యంలో అన్నదానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ :** నారాయణపేట పట్టణంలోని మడి ఈశ్వర్ మందిరంలో ఆదివారం కార్తీక మాసం అమావాస్య సందర్భంగా ఎస్ ఎస్ కే సమాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నాగుబాయి కృష్ణవర్మ ఆధ్వర్యంలో అన్నదానంనిర్వహించారు.మహిళలు,భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సమాజ్ పెద్దలు,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
02 డిసెంబర్ 2024

## రేపు దివ్యాంగుల దినోత్సవం

**పాలమూరు మేజర్ న్యూస్ :** దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని రేపు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్ లో దివ్యాంగుల దినోత్సవం నిర్వహించనున్నామని జిల్లా మహిళా శిశువృద్ధులు వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని తెలంగాణ చౌరస్తా నుండి అంబేద్కర్ కళాభవన్ వరకు దివ్యాంగుల ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టనున్నామని ర్యాలీలో కలెక్టర్ విజయేంద్ర బోయి ఇతర అధికారులు పాల్గొంటారని తెలిపారు. అనంతరం అంబేద్కర్ కళాభవన్లో జరిగే సభలో దివ్యాంగులకు నిర్వహించిన క్రీడల్లో పాల్గొన్న వారికి బహుమతులు ప్రధాన ఉత్సవం, మెడల్స్ అందజేయడం జరుగుతుందన్నారు. దివ్యాంగుల సంఘాల ప్రతినిధులను సేవాసత్తారాలు సన్మానం చేయనున్నామని పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని జిల్లాలోని దివ్యాంగులు దివ్యంగుల సంఘాల ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### స్వర్గీయ పోలీస్ కిష్టయ్య సంస్మరణ సభ గోడ పత్రిక విడుదల...



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాలను అర్పించిన స్వర్గీయ పోలీస్ కిష్టయ్య వర్ధంతి సందర్భంగా సంస్మ రణ సభ గోడ పత్రికను ముదిరాజ్ సంఘం నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భం గా మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్ మాట్లాడారు. ముదిరాజ్ ముద్దు బిడ్డ స్వర్గీయ పోలీస్ కిష్టయ్య తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను అర్పించి చరిత్రలో నిలిచారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆయన వర్ధంతి నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయ కులు లింగం ముదిరాజ్ కృష్ణా ముది రాజ్. ఎర్ర శ్రీను ముది రాజ్. ధనంజయ. శ్రీను ముదిరాజ్. బాలకృష్ణ. గణేష్. జంగయ్య .శ్రీను.నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

### మాలల గర్జనకు సభకు వెళ్లిన నాయకులు.



**కోయిలకొండ మెజర్ న్యూస్:** హైదరాబాదులో లో జరుగుతున్న మాలల సింహ గర్జన సమావేశానికి కోయిలకొండ మండలం నుంచి మాల మహానాడు నాయకులు అధిక మొత్తంలో బయలుదేరినారు. మాల సమస్యలపై పరిష్కరించుకున్నందుకు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి మాల సోదరులు అధిక సంఖ్యలో వచ్చి సమావేశాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాజ్ కుమార్. యాదవ్ కుమార్. రమేష్. అనిల్ కుమార్. ఆంజనేయులు. రాజశేఖర్. శ్రీనివాసులు. నాగరాజు. నవీన్. రాకేష్. నవీన్. భాను. సాయిలు. వెంకటయ్య .గోవిందు. తదితరులు పాల్గొన్నారు.

### మాలల సింహగర్జనకు తరలిన నాయకులు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల సింహగర్జన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిన్న ఆదివారం జరిగే సభకు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గల మాల సామాజిక వర్గానికి చెందిన నాయకులు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాబా సాహెబ్ అంబేద్కర్ కు పూలమాలలు సమర్పించి నినాదాలు చేస్తూ హైదరాబాదు తరలివెళ్లారు.ఈకార్యక్రమంలో నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య,తాజామాజీ ఎంపీపీ అనంతయ్య,కారుకొండ కావలి రమేష్,నర్సింలు,రమేష్ సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నదానం ఏర్పాటు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** ఆదివారం అమావాస్య సందర్భంగా శ్రీరామకొండ క్షేత్రం పైకి శ్రీరామ పాదాన్ని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ఘనంగా అన్నదానం మైనార్టీ నాయకులు సిరాజుద్దీన్ , భీ ఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షులు నాజిమ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని ప్రతి ఏటా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నామా ని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మల్లయ్య యాదవ్, మోధిపురం రవి, సంగనో నిల్లి శ్రీనివాసరెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్, రాజు,ఆంజనేయులు, కురుమయ్య పాల్గొన్నారు.

## సామాజిక చైతన్యంతోనే సాహిత్యం సుసంపన్నం



**పాలమూరు మేజర్ న్యూస్:** కవులు, రచయితల్లో సామాజిక అస్తిత్వ చైతన్యం ఉంటేనే వారు వెలువరించే సాహిత్యం సుసంపన్నమవుతుందని ప్రసిద్ధ రచయిత, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. నాళేశ్వరం శంకరం అభిప్రాయపడ్డారు. తెలంగాణ సాహితి మహబూబ్ నగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వాగ్దేవి జూనియర్ కళాశాలలో జరిగిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. "సాహిత్యం-సమాజం" అనే అంశంపై సుదీర్ఘంగా ఉపన్యసించారు. సాహిత్యంలో పాటకు ప్రత్యేక స్థానం ఉందని.. ఉద్యమకారుని పాట సమాజాన్ని చైతన్యవంతం చేస్తే.. సినీ పాటలు వినోదాన్ని మాత్రమే కలిగించి ప్రజల జేబులని గుల్ల చేస్తాయన్నారు. ప్రస్తుతం దేశం కుంపట్లో మండుతోందని , సాహితీవేత్తలు తమ గుండె గొంతుకలో సమాజం కోసం కొట్లాడి వారిని మేల్కొల్పాలని ఆయన సూచించారు. సాహితీవేత్తలు కేవలం కవితల వరకే పరిమితం కాకుండా వివిధ సాహిత్య ప్రక్రియల్లో విశ్లేషణాత్మక, వివరణాత్మక అంశాలతో సాహిత్య సేద్యాన్ని సుసంపన్నం చేయాలని తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్ధన ఉపాధ్యక్షులు అనంతోజు మోహనకృష్ణ తదితర వక్తలు సూచించారు. ప్రసిద్ధ గజల్ కవి వెంకటేశ్వర శర్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ సాహితి మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పోలు యాదయ్య కార్యదర్శి నివేదికను చదవగా, నాగర్ కర్నూల్ జిల్లా నివేదికను డా. భానుచందర్ చదివి వినిపించారు. కవి సమ్మేళనానికి ప్రముఖ కవి కె. లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షత వహించగా, తెలంగాణ సాహితి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ వహీద్ ఖాన్ నిర్వహించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన 45 మంది కవులు వివిధ సామాజిక అంశాలపై తాము రచించిన కవిత్వాన్ని కవి సమ్మేళనంలో వినిపించి, ఆహూతులను అలరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితీ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఖాజా మైనద్దీన్ కొప్పోలు యాదయ్య కార్యదర్శులు కాళిదాసు, ప్రమోద్ కుమార్, వనపర్తి జిల్లా తెలంగాణ సాహితీ కార్యదర్శి రాజారాం ప్రకాష్ ప్రముఖ విద్యావేత్తలు సురభి జగపతిరావు, భాస్కరయ్య, ప్రసిద్ధ కవులు పొద్దుటూరు ఎల్లారెడ్డి, వనపట్ల సుబ్బయ్య, వెన్నెల సత్యం, వైద్యం భాస్కర్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల స్థాయి పోటీల విజేతలు వీరే



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో ఎంఈఓ నాగ్యా నాయక్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థుల చేత"పునరుత్పాదక శక్తివనరులు"అనే అంశంపై ఉపన్యాస,వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలను ప్రకటించారు.వ్యాసరచన పోటీలలో ఆంగ్ల మాధ్యమంలో జడ్పిహెచ్ఎస్ నవాబుపేట్ 9వ,తరగతి ఆనందికి ప్రథమ బహుమతి,జడ్పిహెచ్ఎస్ కారకొండ పదవ తరగతి మౌనికకు ద్వితీయ బహుమతి,జడ్పీహెచ్ఎస్ నవాబుపేట్10,వ,తరగతి పల్లవికి తృతీయ బహుమతి రాగా,తెలుగు మాధ్యమంలో కేజీబీవీ నవాబుపేట్9,వ,తరగతి జల్సా కు ప్రథమ బహుమతి,జెడ్పిహెచ్ఎస్ నవాబుపేట్10,వ,తరగతి శ్రావణికి ద్వితీయ బహుమతి,జడ్పిహెచ్ఎస్ ఇప్పటూర్10,వ,తరగతి కీర్తనకు తృతీయ బహుమతి వచ్చాయి.ఉపన్యాస పోటీలలోఆంగ్లమాధ్యమంలో జడ్పీహెచ్ఎస్ ఇప్పటూరు 9,వ,తరగతి,ఆనందికి ప్రథమబహుమతి, జడ్పీహెచ్ఎస్ నవాబుపేట్ 10,వ,తరగతి పల్లవికి ద్వితీయ బహుమతి, జడ్పిహెచ్ఎస్ కారుకొండ 9,వ,తరగతి బలరామకృష్ణకు తృతీయ బహుమతి రాగా తెలుగు మాధ్యమంలో జడ్పిహెచ్ఎస్ ఇప్పటూర్10,వ,తరగతి యోగేష్ కి ప్రథమ బహుమతి,కేజీబీవీ నవాబుపేట్10,వ,తరగతి సంధ్య కు ద్వితీయ బహుమతి, జడ్పిహెచ్ఎస్ నవాబుపేట్ 10 వ తరగతి సింధుకు తృతీయ బహుమతి వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థి పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసిన ఎస్. రవీందర్ రెడ్డి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** ఆదివారం అమావాస్య సందర్భంగా శ్రీరామకొండ క్షేత్రం పైకి శ్రీరామ పాదాన్ని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు అన్నదానం నవోదయ విద్యాసంస్థల చైర్మన్ ఎస్ . రవీందర్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజేశ్వర్ రెడ్డి జ్ఞాపకార్థంతో, భీ ఆర్ఎస్ పార్టీ నారాయణపేట అధ్యక్షులు (మాజీ ఎమ్మెల్యే) ఎస్. రాజేందర్ రెడ్డి సమక్షంలో ఆదివారం అమావాస్య వచ్చిందంటే వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా వచ్చిన భక్తులకు త్రాగునీటి సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మల్లయ్య యాదవ్, మోధిపురం రవి, సంగనో నిల్లి శ్రీనివాసరెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్, ఆంజనేయులు, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టుల పేరుతో తన క్యాబినెట్ మంత్రులు ఎమ్మెల్యేలకు పొందే విధంగా ప్రజల సొమ్మును దోచుకున్న గత బిఆర్ఎస్ ప్రభుత్వం

- మొదటి ముఖ్యమంత్రి నెంబర్ వన్ కేడి కేసీఆర్ బిఆర్ఎస్ నాయకుల్లారా
- టీపీసీసీ గద్వాల అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధరూర్ రవి



**ధరూర్ మేజర్ న్యూస్ :** గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమాత్రం లేదని అంతకు ముందు ఉన్నటువంటి మా కాంగ్రెస్ ప్రభుత్వం నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంతో పాటు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలతో రైతు ప్రతి ఎకరంలో పంట పండించాలని లక్ష్యంతో ప్రాజెక్ట్ లకు రూపకల్పన చేసిందని టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి అన్నారు.. ఈ సందర్భంగా ధరూర్ మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం లోని దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని అక్కడక్కడ 10 నుంచి 20 శాతం పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేస్తామని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వందల వేల కోట్ల రూపాయలను తమ పార్టీ మంత్రివర్గను ఎమ్మెల్యేలను ధనవంతులుగా చేయడానికి మాత్రమే నిధులను మంజూరు చేసిందని ఇప్పటివరకు గద్వాల్ నియోజకవర్గంలోని నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన గుడ్డెందొడ్డి,ర్యాలంపాడు,నాగర్ దొడ్డి రిజర్వాయర్ లకు పూర్తి స్థాయిలో పనులను పూర్తి చేయలేదని, ఇప్పటికీ పనికిరాని రిజర్వాయర్లు నీటిని నిల్వ చేసి రైతులకు నీరు ఇచ్చిన పాపాన్న పొలేదాని,బిఆర్ఎస్ ప్రభుత్వంలో అసంపూర్తి పనుల పేరుతో అక్రమంగా దోచుకున్న మంత్రులను ఎమ్మెల్యేలను ప్రశ్నించే తత్వం బిఆర్ఎస్ పార్టీ నాయకులలో లేక ఉమ్మడి మహబూబ్ నగర్ లో జరిగిన రైతు పండుగ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు అవగాహన లేకుండా విమర్శలు చేయడం మనుకోవాలని,గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడ కూడా రైతులను గిరిజనులను భయభ్రాంతులకు గురిచేసినట్లు ప్రసంగించలేదని తమ ప్రభుత్వంలో చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పై బిఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేయడం మొదలుపెట్టాలని ధరూర్ రవి అన్నారు.ఎలాంటి నిధులు జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి వందల కోట్లు ప్రకటించలేదని మాట్లాడుతున్న విఆర్ఎస్ నాయకులారా టిఆర్ఎస్ పార్టీ తరపునుండి గెలిచినటువంటి స్థానిక ఎమ్మెల్యే గద్వాల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పార్టీలో చేరినటువంటి ఆయనపై ఎందుకు మాట్లాడట్లేదు బిఆర్ఎస్ నాయకుల్లారా అని మిమ్మల్ని ప్రశ్నిస్తున్నాం, పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వంలో చేయను అభివృద్ధి ఏ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో చేస్తావని అడగడానికి మీకు చేతకాదా గెలిచిందొక పార్టీ చెప్పేది ఒక పార్టీ అంతా ఒకటే కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత తీసుకొచ్చే విధంగా బిఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని ప్రజలందరూ గమనిస్తున్నారు. ఇంకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల విమర్శలు చేయడం మానుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

## ప్రతి ఒక్కరికి ఉద్యోగ పదవి విరమణ తప్పనిసరి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** శేషాజీవితం ఆనందంగా గడపాలని, కౌకుంట్ల మండలానికి చెందిన యువకులు అన్నారు. ఆదివారం కౌకుంట్ల మండలానికి చెందిన ఎ.ఎస్ఐ బీచ్ పల్లి, పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కౌకుంట్ల మండల యువకులు మాట్లాడుతూ బీచుపల్లి చెదరని చిరునవ్వు, మృదు స్వభావి, ఎంతోమందికి తన వంతుగా సేవలు చేస్తూ, ధర్మబద్ధంగా, న్యాయంబద్ధంగా, నడుచుకుంటూ ఆపదలో ఉన్నవారికి సహాయ, సహకారాలు అందించేవారన్నారు. అనంతరం పదవి శుభాకాంక్షలు తెలిపి,వారిని శాలువతో ఘనంగా సన్మానించిన,టీచర్ అఖిల్ పాషా, డాక్టర్ నజీర్, కంప్యూటర్ ఫాసియొద్దీన్ , మీడియా యాకూబ్, పోలీస్ వీరేశ్, సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా తెలంగాణ అమరవీరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనపురం మండలం అజ్జకొల్ గ్రామంలో మలిదశ ఉద్యమ అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి సందర్భంగా రామన్ పాడు గ్రామంలో ఘన నివాళు లు అర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం డిసెంబర్ 1/2009నా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కామారెడ్డి పట్టణ నడిబొడ్డున పోలీస్ డ్యూటీలో ఉండి సెల్ టవర్ ఎక్కి, నా ఈ చావుతోనైనా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడాలని జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ సర్వీస్ తుపాకీతో కనతపై కాల్చుకొని వీర మరణం పొంది తెలంగాణ తొలి అమరుడైన సందర్భంగా రామన్ పాడు గ్రామంలో వివిధ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు, గ్రామ ప్రధాన కూడలిలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి, వారి ఉద్యమ పాత్ర గురించి స్మరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో రామన్ పాడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

### కుర్వపల్లిలో ఘనంగా శివపార్వతుల కళ్యాణ వేడుకలు



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ మండల పరిధిలోని కుర్వపల్లి గ్రామంలో శివపార్వతుల కళ్యాణ వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. కార్తీక దామోదరుని వేడుకల్లో భాగంగా చివరి రోజైన ఆదివారం అమావాస్య పర్వదినం సందర్భంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. శ్రీ శివాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.అనంతరం ఆంజనేయస్వామి శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా నైవేద్యాలు కాయ కర్పూరాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు ఆలపించిన శివనామస్మరణలు గ్రామంలో మారుమోగాయి. ఈ కళ్యాణ వేడుకలకు వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిరసన ర్యాలీని జయప్రదం చేయండి.



**మహబూబ్ నగర్ , మేజర్ న్యూస్:** బంగ్లాదేశ్ లో జరుగుతున్న అక్రమ హిందు స్వాముల అరెస్టులకు నిరసనగా హిందు ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు హిందూ ఐక్యవేదిక కన్వీనర్ సీమా నరేంద్ర అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వీర బ్రహ్మం స్వామి మఠం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీన ఉదయం 10.00 గంటలకు పాలమూరు జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం నుండి క్లాక్ టవర్ వరకు నిరసన ర్యాలీ తీయనునట్లు తెలిపారు ఈ ర్యాలీకి హిందూ బంధువులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బంగ్లాదేశ్ లో హిందువులు, హిందు స్వామిజీ లు, సనాతన ధర్మ ప్రచార కార్యదర్శి ప్రభుపాద చిన్మయి కృష్ణదాస్ స్వామి అక్రమ అరెస్ట్ కి నిరసనగా ఈ ర్యాలి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారు ప్రతినిధులు మద్ది యాదిరెడ్డి, మెట్టుకడి శ్రీనివాసులు, రెబ్బ విగ్నేశ్ కాంత్, రాజమల్లేశ్, వసంతపు వెంకటేష్, మఠం మయుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

### మిషన్ భగీరథ నీటి లీకేజీని సరిచేయండి
### రాయపల్లి గ్రామస్తుల విజ్ఞప్తి..



**రాజాపూర్, మేజర్ న్యూస్::** రాజాపూర్ మండలంలోని రాయపల్లి గ్రామ సమీపంలో గల మిషన్ భగీరథ నీరు గత 15 రోజులుగా లీకేజ్ అవుతున్నా అధికారులు ఎవరు పట్టించుకోవడంలేదని ఆదివారం గ్రామస్తులు పేర్కొన్నారు. నీరు వృధా కావడం వల్ల గ్రామానికి నీటి సరఫరా సక్రమంగా కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ నీరు వృధా కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని రాయపల్లి గ్రామస్తులు అధికారులను వారు వేడుకుంటున్నారు.

### పదవి విరమణ సన్మానంలో పాల్గొన్న
### జిల్లా పాడి పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కసిరెడ్డి రాజకుమార్



నవాబుపేట్ మేజర్ న్యూస్:మహబూబ్ నగర్ విజయ డైరీ జూనియర్ మేనేజర్ గా విధులు నిర్వహించిన యాదయ్య నిన్న ఆదివారం పదవి విరమణ మహోత్సవంలో మండల పరిధిలోని కారుకొండ గ్రామానికి చెందిన మహబూబ్ నగర్ జిల్లా పాడి పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కసిరెడ్డి రాజకుమార్ యాదయ్య పదవి విరమణ సన్మాన సభలో పాల్గొని,ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో నాయకులు కామారం నరసింహులు,పోమాల్ కొందుటి నరేష్ ఉషమ్మగారి శ్రీనివాస్ గౌడ్,జర్నలిస్ట్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాస అమావాస్య కోట్ల ఆంజనేయుడికి తమలపాకులతో లక్ష దీపారాధన

- కోట్ల రామలింగేశ్వరుడికి మహా మండల శివదీక్ష స్వాముల రుద్రాభిషేకం
- సంసారంలో ప్రశాంతత లేనివారికి వ్యాపారంలో నష్టాలు వాటిలిన వారికి ఆంజనేయ స్వామికి ఆకు పూజ ఉత్తమం
- సకల దిష్టి దోష నివారణకు కోట్ల ఆంజనేయస్వామికి అభిషేక ఆకుపూజ ఉత్తమం
- ఆలయ అర్చకులు రామాచార్యులు









**కొత్తకోట మేజర్ న్యూస్ :** శాస్త్రీయ వచనం ప్రకారం ఆంజనేయుడు శివాంశ సంభూతుడని 11వ అవతారంగా పేర్కొంటారని అర్చకులు రామాచార్యులు అన్నారు. రామ భజన ఎక్కడ జరిగినా అక్కడ హనుమంతుడు వచ్చి కూర్చుంటాడని భక్తుల విశ్వాసంగా పేర్కొంటారు. కార్తీక మాసం ఆదివారం అమావాస్యను పురస్కరించుకొని మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కోట్ల ఆంజనేయస్వామికి ఆరు వేల ఎనమిది తమలపాకులతో పూజ మహోత్సవం కొనసాగించారు. ముందుగా విఘ్నేశ్వరునికి కోట్ల రామలింగేశ్వర ఆంజనేయ స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకించి తమలపాకులు పూలమాలతో శోభాయ మయంగా అలంకరించి వేద పండితుల మంత్ర ఉత్సాహరణతో ఘనంగా పూజలు నిర్వహించడం జరిగింది. కార్తీక మాసం ఆదివారం అమావాస్య సందర్భంగా భక్తులు వేకువజామున స్వామికి ప్రదక్షిణలు చేస్తూ కాయ కర్పూరాలు సమర్పించారు. ఈ సందర్భంగా కోట్ల ఆలయ అర్చకులు రామాచార్యులు మాట్లాడుతూ వాయుదేవుని అనుగ్రహంతో పుట్టిన వాయునందనుడిని తమలపాకులతో పూజించిన వారందరికీ సకల శుభాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయన్నారు. తమలపాకులకు మరోపేరు నాగవల్లీ దళాలని.. తమలపాకులతో పూజించడంవలన నాగదోష శాంతి కూడా జరుగుతుందన్నారు. ఆంజనేయస్వామి రుద్ర సంభూతుడు కావున తమలపాకులు ఆయని శాంతినిస్తాయన్నారు. అశోక వనంలో ఉన్న సీతమ్మవారికి హనుమంతుడు రాములవారి సందేశము చెప్పినప్పుడు, అమ్మవారు ఆనందంతో హనుమంతునికి తమలపాకుల దండ వేశారని అందుకే స్వామికి తమలపాకుల దండ అంటే ప్రీతిగా పేర్కొన్నారు. అరటిపండ్ల నివేదన, సింధూర సమర్పణ, శని, మంగళవారములలో తమలపాకులతో పూజ హనుమంతుని ఆరాధనలో ముఖ్యమైనవి తెలిపారు. ముఖ్యంగా శనైశ్చర దృష్టి ఉన్నవారు ఆంజనేయ స్వామికి తమలపాకుల హారాన్ని వేస్తే శనీశ్వరుని అనుగ్రహం కలుగుతుందని.. వైద్య పరంగా నయంకానీ వ్యాధులకు స్వామికి తమలపాకుల హారాన్ని వేసి, ప్రసాదాన్ని స్వీకరిస్తే అన్ని రోగాలు నయమవుతాయన్నారు. అంతేకాకుండా వాద ప్రతివాదాల్లో స్వామిని ప్రార్థించి తమలపాకుల హారాన్ని సమర్పించి, ప్రసాదం తీసుకుంటే జయం కలుగుతుందన్నారు. సంసారంలో ప్రశాంతత లేని వారు వ్యాపారంలో నష్టాలు వాటిలిన వారు స్వామివారి తమలపాకుల పూజలో పాల్గొన్న వారికి స్వామివారి కరుణాకటాక్షాలు కలుగుతాయన్నారు. అనంతరం స్వామి ధూప దీప నైవేద్యాలు సమర్పించి భక్తులు ముక్కులు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పూజా కార్యక్రమం అనంతరం రాత్రి లక్షదీప దీపారాధనతో భక్తుల దీప కాంతులు వెదజల్లాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామాచార్యులు, ఎల్లంపల్లి శేఖర్ రెడ్డి దంపతులు, మహా మండలం శివదీక్ష స్వాములు లక్ష్మీ శేఖర్ రెడ్డి దంపతులు, శాంతి రెడ్డి, దాసరి సురేష్, దాసరి శివ, సురేందర్ రెడ్డి, శ్రీధర్, ఆలయ నిర్వాహకులు జనార్దన్ రెడ్డి దంపతులు , శ్రీనివాస్ రెడ్డి దంపతులు, రామకృష్ణారెడ్డి దంపతులు, భక్తాదులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

### విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకేదుకే వ్యాస రచన పోటీలు - మండల విద్యాధికారి సుధాకర్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నామని రాజాపూర్ మండల విద్యాధికారి సుధాకర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా మండల స్థాయి పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు,ఉపన్యాస పోటీలను ఆదివారం రాజాపూర్ మండల స్థాయి విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఎంఇఓ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వ్యాసరచన,ఉపన్యాస పోటీలను పునరుత్పాదక ఇంధన వనరుల అంశంపై నిర్వహించారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు సోమవారం జిల్లా స్థాయిలోను పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఎంఇఓ సుధాకర్ తెలిపారు. మండల స్థాయి వ్యాసరచన పోటీలో ఆంగ్ల మాధ్యమంలో నుండి మొదటి స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజాపూర్ విద్యార్థి సభవాట్ వినోద్ నాయక్,రెండో స్థానం తిర్మలాపూర్ పాఠశాల విద్యార్థి నవ్యశ్రీ, తెలుగు మీడియం ఉండి రంగారెడ్డి గూడ పాఠశాల విద్యార్థి గీత,రెండవ స్థానం రాజాపూర్ పాఠశాల విద్యార్థి విజయ మరియు ఉపన్యాస పోటీల్లో మొదటి స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఓంకుమారి ,కేజీబీవీ లో రెండవ స్థానంలో గీతికా మరియు తెలుగు మీడియం నుండి రంగారెడ్డి గూడ వేణు, తిర్మలాపూర్ నుండి పవని ఎంపిక కావడం జరిగింది.వారికి ఎంఇఓ సుధాకర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంఇఓ సుధాకర్, ఉపాధ్యాయులు హనుమపప్ప, హనుమంత్, సరళ, సరోజ, భాగ్యలక్ష్మి, సతీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జనవరి 19న చెలో హైదరాబాదులో జరిగే మాదిగల మహా గర్జన సభ

### - చలో హైదరాబాద్ పోస్టర్ విడుదల చేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** జనవరి 19న హైదరాబాద్లో జరిగే చలో హైదరాబాద్ మహా మాదిగల గర్జన సభను విజయ వంతమ్ చేయాలని నేడు మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో చలో హైదరాబాద్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కర పాత్రల పోస్టర్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దిబ్బలి ఆంజనేయులు ఎంఆర్పి నాయకులు కలిసి విడుదల చేశారు అనంతరం వారు మాట్లాడుతూ మాదిగ దండోరా 30 ఏళ్ల ఉద్యమ ఫలితంగా భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మాదిగల చిరకాల కాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ న్యాయమేనని పేర్కొంటూ రాష్ట్రాలు ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించవచ్చని తీర్పు చెప్పిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేయకుండా ఇంకా జాప్యం చేయడానికి నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా మాదిగలు మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో స్కూటర్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ %వీజుఖీ% అధ్యక్షులు చిన్న నర్సింలు. దేవరకద్ర మండల అధ్యక్షులు ఎలస్వామి.ప్రధాన కార్యదర్శి గజాపగా హన్మంత్ మరియు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కె.రాజు.గడ్డమీది రాజు.దేవరకద్ర మండల నాయకులు, మొగులయ్య.విద్రన్న,శ్రీను ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను విస్మరించిన బీఆర్ ఎస్ ప్రభుత్వం

### - జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు గంజి ఆంజనేయులు



**పాలమూరు మేజర్ న్యూస్:** తొలి, దశ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు గంజి అంజనేయులు విమర్శించారు. ఆదివారం మలిదశ ఉద్యమకారుడు కానిస్టేబుల్ 15వ వర్ధంతిని స్థానిక శ్రీనివాస కాలనీలోని ముదిరాజ్ భవన్ ఆవరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలి దశ ఉద్యమంలో అనేకమంది విద్యార్థులు చనిపోవడం, ఉద్యమం తీవ్రస్థాయికి చేరినప్పటికీ ప్రభుత్వాలనుంచి స్పందన రాకపోవడంతోనాడు విధిలో ఉన్న కానిస్టేబుల్ కిష్టయ్య చలించి పోయి తీవ్ర ఆవేదనతో జై తెలంగాణ అంటూ తన చేతిలోని రివాల్వారు తీసుకొని ఆత్మార్పణ చేసుకున్నారని గుర్తు చేశారు. అక్కడి నుంచి ఉద్యమం తీవ్రస్థాయికి చేరి చివరికి ప్రత్యేక రాష్ట్ర ప్రకటన చేయవలసి వచ్చిందన్నారు. ఉద్యమకారులు ప్రాణ త్యాగాలు చేసిన తెలంగాణలో గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఎక్కడ ఉద్యమకారులకు తగిన గుర్తింపు ఇవ్వలేదని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యమకారులను గుర్తిస్తూ వారి తగ్గ గౌరవం ఇస్తూ వారి కుటుంబాలను గౌరవిస్తుందన్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వమే కానిస్టేబుల్ కిష్టయ్య విగ్రహం ఏర్పాటు చేసి అధికారికంగా వర్ధంతి నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షులు మనోహర్, బాలప్ప, ఆంజనేయులు, నరసింహులు, శేఖర్ పాల్గొన్నారు.

## అల్ప సంఖ్యాక వర్గాలు విదేశీ విద్యకై స్కాలర్షిప్ దరఖాస్తులు



**నారాయణపేట మేజర్ న్యూస్:** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్రంలోని అల్ప సంఖ్యాక వర్గాల (ముస్లిములు, క్రైస్తవులు, బౌద్ధులు, సిక్కులు, జైనులు, పార్శీలు) వారు విదేశాలలో పై చదువుల నిమిత్తము సి.ఎం. ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకము ద్వారా పీజీ , వైద్య విద్యా కొరకు అమెరికా, ఆస్ట్రేలియా, లండన్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిలాండ్, సౌత్ కొరియా మరియు సింగపూర్ దేశాలలోచదువుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆదివారం ప్రకటనలో తెలియజేశారు. 2024 ఆగస్టు 1 నుండి డిసెంబర్ 31 కాలంలో (ఫాల్ సీజన్) అడ్మిషన్ తీసుకున్న అర్హత కలిగిన అభ్యర్థులు **%www.telanganaepass.cgg.gov.in%** వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవలెనని విద్యార్థుల తల్లితండ్రుల వార్షిక ఆదాయము రూ. 5 లక్షల లోపు ఉండవలని ఇట్టి పథకము క్రింద ఎంపిక చేయబడిన ప్రతి విద్యార్థికి స్కాలర్ షిప్ / ఆర్థిక సహాయము క్రింద %=o%.20,00,000-00 (ఇరవై లక్షలు) రెండు విడుతలలో చెల్లించబడునని అన్నారు. మరియు ఒక విమాన ప్రయాణ చార్జీలు %=o%. 60,000-00 (అరవై వేలు) మించకుండా చెల్లించబడును తెలిపారు. దరఖాస్తులు ఆన్ లైన్ లో ఈ నెల 31 సా. 5 గ%శీ%. ల వరకు వరకు నమోదు చేసుకోవాలని ఆన్ లైన్ నందు సమర్పించిన దరఖాస్తు మరియు జతపత్రాలు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, నారాయణపేట గారి కార్యాలయములో 2025 జనవరి 20 లొగా సమర్పించవలెను సూచించారు.

## మాలల సింహగర్జనకు భారీగా తరలిన జనం



**పాలమూరు మేజర్ న్యూస్:** ఆదివారం సికింద్రాబాద్లో నిర్వహించిన మాలల సింహగర్జన కార్యక్రమానికి ఉమ్మడి మహబూబ్నగర్ ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేశారని జాతీయ మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ బ్యాగరీ వెంకటస్వామి ఆదివారం సూర్య దినపత్రికతో అన్నారు. మాలల సత్తాను చాటుతూనే దళితులు ఐక్యత కోసం జరిగే ప్రయత్నంలో లక్షలాదిమంది తల్లి రావడం సంతోషంగా ఉందన్నారు. మాలలను దళితులను ఐక్యం చేసేంతవరకు ఉద్యమాన్ని విరమించబోయేది లేదని ఆయన తెలిపారు.

## ఏమి సాధించారని రైతు పండుగ సంబరాలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** రైతు సమస్యలు పరిష్కరించకుండా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏమి సాధించారని రైతు పండుగ సంబరాలు జరుపుకుంటున్నారని ఆదివారం కున్సి బిఆర్ఎస్ నాయకులు భీమ్ ఒక ప్రకటనలో ప్రశ్నించారు. రైతులకు పెట్టుబడి సాయంగా ఇవ్వాల్సిన రైతు భరోసా ఎగ్గొట్టి , రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిందని ఇప్పుడు రైతు పండుగ సంబరాలంటూ కొత్త డ్రామా తెరలేపారని ఆరోపించారు. కేసీఆర్ హయంలో రైతుకు పెట్టుబడి సాయం గా పంట వేయిటకు ముందే రైతుబంధు ఏసీ, రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందించి రైతును రాజును చేసిన ఘనత కెసిఆర్ దన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పి సంవత్సరం పూర్తవుతున్న ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ఏ పథకం అమలు చేయలేదని, ఉత్సవాలు జరుపుకునే అర్హత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం లేదని ఆరోపించారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్త శుద్ధి ఉంటే వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీలు సంపూర్ణంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నేడు ఉమ్మడి బాలనగర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహొత్సవానికి జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశానుసారం నవాబుపేట్ మండల పరిధిలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ శాఖల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మండల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నీరటి రామచంద్రయ్య కోరారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు....



నర్వ మేజర్ న్యూస్: నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన బి అనూష మొదటి,తేజస్విని రెండవ,టి ప్రవళిక మూడవ స్థానాలలో నిలిచారు.గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు నర్వ మండల విద్యాధికారి ఎన్ రామకృష్ణ అభినందిస్తూ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఇలాంటి మరెన్నో పోటీ పరీక్షలలో పాల్గొని గెలుపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేష్,మన్యం, ప్రకాష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ, కురుమూర్తి స్వామి జాతరకు పోటెత్తిన భక్తజనం

**- జాతర రహదారులన్నీ స్వామివారి దర్శనానికే - యాత్రికులకు కొనుగోళ్ళతో సందడి - క్యూలైన్లో అవస్థలు పడ్డ భక్తులు**





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి జాతరకు భక్తులు పోటెత్తారు.ఆదివారం అమావాస్య కావడం అదేవిధంగా పట్టణ ప్రాంతాలకు చెందిన ఉద్యోగులు సెలవు కావడంతో శ్రీ కురుమూర్తి స్వామి కొండ భక్తులతో పోటెత్తింది.కొండ దిగువ నుంచి స్వామివారి సన్నిధి వరకు క్యూలైన్లలో గంటల తరబడి బారులు తీరి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అవస్థలు పడ్డారు.కొండ దిగువన వేలాదిగా తరలివచ్చిన భక్తులతో జాతర మైదానం కిక్కిరిసిపోయింది.భక్తులను అదుపు చేసేందుకు దేవస్థాన సిబ్బంది , పోలీసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.రాజగోపురం ముందు భక్తులు కార్తీక దీపాలు వెలిగించి స్వామివారిని స్మరించుకున్నారు.స్వామివారి దర్శనానికి తరలివచ్చే భక్తులకు దర్శనంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవస్థాన అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని భక్తులు కోరుతున్నారు.కొండపై తిరుమల తిరుపతి దేవస్థానంలో మాదిరిగా భక్తులు వేచి ఉండే షెడ్లను ఏర్పాటు చేస్తే సమయపాలన అనుగుణంగా దర్శనానికి పంపిస్తే భక్తులకు ఇబ్బందులు రావని పలువురు భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.దాసంగాల పేరిట కొత్త మట్టికుండలో పచ్చిపులుసు పరమాన్నంతో స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు.భక్తులు స్వామివారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుని భక్తులు పునీతులయ్యారు.కొండ దిగువన కళ్యాణ మండపం,కోనేరు పరిసర ప్రాంతాలు చెత్త చెదారం పేరుకుపోయి దుర్వాసన వస్తుందని, ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటిస్తే పారిశుద్ధ్య లోపం కనిపించదని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. యాత్రికలు కొనుగోళ్లతో సందడి : పట్టణ, పల్లె ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్న అనంతరం కొండ దిగువన జాతర మైదానం లోని మిఠాయి, ఫ్యాన్సీ, ఇత్తడి, రాగి వస్తువులు, మట్టి గాజులు, పిల్లల ఆట వస్తువులు దుకాణాలు యాత్రికుల కొనుగోళ్లతో సందడిగా మారాయి.సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పల్లెవాసులు తమ ఇంటి ఆడపడుచులకు మట్టి గాజులు వేయించడం ఆనవాయితీ, జాతరకు వస్తే తప్పనిసరిగా మిఠాయిలను కొనుగోలు చేస్తారు పల్లెవాసులు, రంగులరాట్నాల వద్ద యువతి, యువకులు, చిన్నారుల కోలాహలం కనిపించింది.జాతరలో వస్తువుల కొనుగోలు అనంతరం జాతర మైదానానికి అనుకొని ఏర్పాటుచేసిన మాంసం దుకాణాలలో మాంసప్రియలతో కిక్కిరిసిపోయింది.పల్లె ,పట్టణ ప్రాంతాల నుంచి తరలివచ్చిన యాత్రికులు కాల్చిన మాంసాన్ని రుచి చూడడం తప్పనిసరి ,తమ కుటుంబ సభ్యులతో కలిసి కాల్చిన మాంసాన్ని రుచి చూసిన తర్వాతే తమ గ్రామాల వైపు బయలుదేరుతారు.

## అసమానతలు లేని విద్యను అందించాలి - టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవేందర్




**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఉడ్మల్ గిద్ద గ్రామంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవేందర్ మాట్లాడుతూ భారత దేశంలో అసమానతలు లేని విద్యను విద్యార్థులకు అందించాలన్నారు.అలాగే పీడిఎస్యు జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ అధ్యక్షత వహించగా టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవేందర్ ప్రారంభించి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యాలయాలలో విద్యార్థులకు భవిష్యత్ లో ఉపయోగపడే విద్యను అందించాలని ఉన్నోడికి ఒక్క విద్య లేనోడికి ఒక్క విద్య అని రెండు రకాల విద్య విధానం మన దేశంలో ఉంది అని అన్నారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం మళ్ళీ విద్య సంస్థలలో వ్యవస్థ ను పూర్తిగా కాషాయకరణ వైపు తీసుకుపోతుంది.పురాణాలే నిజమైన చదువు అని దానినే మరి నొక్కి విద్యార్థుల మేధాలలో నింపుతున్నారు అని అన్నారు. ప్రశ్నించే విద్యార్థులను కాకుండా మూఢనమ్మకాలను పెంచి పోసించే విద్య వైపు విద్యార్థిలోకాని ముంచుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాని పూర్తిగా విస్మరించి ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రిని నియమించలేదు కనీసం విద్యరంగం పట్ల ఒక్క కమిషన్ ను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశ లో నేడు ప్రభుత్వం లేదు అని అన్నారు ఉచితల పేరుతో నే కాలయాపన చేస్తూ విద్యర్తుల జీవితాలతో చెలగాటం ఆడుతుంది అని అన్నారు.ఈ కౌన్సిల్ కు పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు పి. రామకృష్ణ ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడ్డడం జరిగింది ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విద్యారంగాని విస్మరించి ప్రయివేట్,,కార్పొరేట్ విద్య సంస్థలకు కొమ్ముకాస్తుంది అని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలలో, హాస్టల్ లో, గురుకులాల్లో, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం పూర్తిగా విషంగా మారిపోతుంది అని అన్నారు విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసి అస్పత్రుల పావుతున్నారు అన్నారు. మంత్రులు ఎమ్మెల్యే లకు లక్షలో జీతాలు ఇస్తూ అని రకాల సౌకర్యాలు కల్పిస్తూ పేద విద్యార్థులు చదువుకునే బడులను గాలికి వదిలేస్తున్నారు అని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఒక్క రోజు కు అందించే భోజనం కోసం 10 నుండి 20 రూపాయలే ఖర్చు చేస్తున్నారు. హాస్టల్ గురుకుల విద్యార్థులకు 50 నుండి 100 రూపాయలు మాత్రమే ఖర్చు చేసి విద్యార్థులకు పౌష్టికహారం అందిస్తున్నాం అని ప్రభుత్వాలు చెపుతున్నాయి అంటే ఎంత సిగ్గు చేటైనా విషయం అని అన్నారు. రాష్ట్రంలో మూడు సంవత్సరాలనుండి ఇప్పటి వరకు విద్యార్థులకు రావాల్సిన 650 కోట్ల ఫీజ్ రియాంబర్స్ మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుంది అని అన్నారు. ఈ రకంగా అనేక రకాలుగా ఇబ్బందుల మధ్య విద్యార్థులు విద్యను అభ్యశిస్తున్నారు అంటే ఎంత దౌర్భాగ్యం అని అన్నారు. ఈ కార్యక్రమం లో పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు బి భాస్కర్, ప్రధాన కార్యదర్శి అజయ్,జిల్లా సహాయ కార్యదర్శి సంధ్య ,గౌస్ ,జిల్లా కోశాధికారి వెంకటేష్, నాయకులు శేఖర్ అజయ్, మహేష్, పుష్పలత, అఖిల, సురేష్, ప్రేమ్ రాజు, సాగర్, అరుణ, వైష్ణవి, నందిని లక్ష్మి , అనిత ,అరుణ , రాజు,సురేష్ ,విక్టర్ పలు తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోనే కార్యకర్తలకు సముచిత స్థానం...



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** పార్టీ కోసం పనిచేసే నాయకులను, కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలేపల్లి యాదయ్య అన్నారు. పార్టీలో కార్యకర్తలుగా కొనసాగుతున్న రాజాపూర్ మండలం అగ్రహారం పొట్లపల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణకు, కుచ్చర్కల్ గ్రామానికి చెందిన నాగిరెడ్డికి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇవ్వడం పట్ల వారిని ఆదివారం సాయంత్రం రాజాపూర్ మండల కేంద్రంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ ల నియామకం కోసం కృషి చేసిన స్థానిక శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్. వెంకట్రామ్ రెడ్డి, కల్లేపల్లి చిన్న శ్రీశైలం యాదవ్, కుచ్చర్ కల్ కుమ్మరి వెంకటయ్య, కుమ్మరి మల్లేష్ తదితరులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మాలల సింహ గర్జనకు తరలిన నాయకులు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :**మిడ్జిల్ మండల కేంద్రం లో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల సింహగర్జన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిన్న ఆదివారం జరిగే సభకు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గల మాల సామాజిక వర్గానికి చెందిన నాయకులు మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో బాబా సాహెబ్ అంబేద్కర్ కు పూలమాలలు సమర్పించి నినాదాలు చేస్తూ హైదరాబాదు తరలివెళ్లారు.ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కో కన్వీనర్ పట్నం బంగారు, మిడ్జిల్ మండల సీనియర్ నాయకులు నందం , జంగయ్య, సీనియర్ నాయకులు రామకృష్ణ, చెన్నయ్య, బంగారు, దయాకర్ ,శేఖర్ ,కృష్ణయ్య, శ్రీను, మన్యం, శ్రీశైలం, బంగారు, విష్ణు, సత్యం, మహేష్ రామకృష్ణ, శివకృష్ణ, నరసింహ ,అన్ని గ్రామాల మాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ కు తరలిన మాల మహానాడు నాయకులు



అలంపూర్ మేజర్ న్యూస్ :హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో ఆదివారం నిర్వహిస్తున్న మాలల సింహగర్జన కు అల్లంపూర్, ఉండవెల్లి, మానవపాడు, ఐజ, రాజోలి, వడ్డేపల్లి, ఇటిక్యాల, ఎర్రవల్లి మండలాలలోని వివిధ గ్రామాల మాలలు భారీ వాహనాలలో 2000వేల మంది తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అల్లంపూర్ చౌరస్తాకు భారీ వాహనాలలో తరలివచ్చి ప్రధాన రహదారి వెంట ర్యాలీ నిర్వహించి హైదరాబాదుకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఎస్సీ వర్గీకరణ నిర్వహించకుండా దొడ్డిదారిలో ఏబిసిడి వర్గీకరణ చేయొచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునర్ సమీక్షించాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తుమ్మల రవికుమార్, అల్లంపూర్ డాక్టర్ రాజన్న, తాలూకా అధ్యక్షులు రంగముని, మాజీ ఎంపిటిసి మునిస్వామి, గొంది మల్ల నారాయణ, అమరాయి రామకృష్ణ జల్లాపురం మద్దిలేటి నరసింహులు బోరెల్లి మహేష్, చిన్నఅముదాలపాడు మాజీ సర్పంచ్ నాగేష్, బలగం నాగరాజు మాల ఉద్యోగస్తులు వల్తాటి మద్దిలేటి, బలగం నాగరాజు, వి నాగరాజు స్వరాజ్ బాబు, వివిధ గ్రామాల మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యవస్థను మెరుగుపర్చాలి



- బడ్జెట్లో విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి
- ప్రభుత్వ పాఠశాలలను అన్ని వసతులతో అభివృద్ధి చేయాలి
- కార్పొరేట్ విద్యావ్యవస్థను నియంత్రించాలి
- నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు
- చదువుకునే స్థాయి నుంచి చదువును కొనే స్థాయికి వచ్చాము
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య

మేడిపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 01)ః కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యవస్థను మెరుగుపరచాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు. మైసయ్య ఆధ్వర్యంలో బోడుప్పల్ ప్రధాన కూడలి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి 302వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు కాబట్టి నేటి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించినప్పుడే భవిష్యత్తులో మన దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని వ్యాఖ్యానించారు. కానీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ కేటాయింపులు చేయడంతో పాఠశాలల్లో సరైన వసతులు లేక ఉపాధ్యాయులు లేక, పేద మధ్యతరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, రోజురోజుకు కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్ట గొడుగుల్లా పెరుగుతూ లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ ప్రజల నడ్డి విడుస్తున్నాయని అన్నారు. అదే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు, విద్యా విధానం ఉన్నట్లయితే సామాన్య ప్రజలు వారి పిల్లలకు పెట్టే ఖర్చుల భారం తగ్గుతుందని, చదువుకునే స్థాయి నుంచి చదువును కొనే స్థాయికి నేడు చేరుకోవడం దురదృష్టకరమని, ప్రభుత్వాలు విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి కార్పొరేట్ విద్యా వ్యవస్థను నియంత్రించాలని నత్తి మైసయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో రాపోలు శ్రీరాములు, గరుగుల యాకయ్య, లక్ష్మీనారాయణ,యేసు రాజు,ఏ రాజేష్,నవరపు బయన్న,వాసు, స్వామి,గణేష్,రాజు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యంః విజయ కుమారి

★ రెన్యువబుల్ ఎనర్జీ రిసోర్సెస్‌పై మేడ్చల్ జిల్లాలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 01)ః ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల సందర్భంగా, విద్యార్థులలో సృజనాత్మకతను అభివృద్ధి చేయడం, ఇంధన వినియోగంపై అవగాహన కల్పించడం అనే లక్ష్యంతో మేడ్చల్ జిల్లాలో ఆదివారం రెన్యువబుల్ ఎనర్జీ రిసోర్సెస్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించబడ్డాయి. కార్యక్రమం ఉద్దేశ్యం: ఈ పోటీలు విద్యార్థులలో సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించడం, ఇంధన వనరుల వినియోగంపై అవగాహన పెంపొందించడం, మరియు పర్యావరణ హిత ఆచరణలను ప్రేరేపించడం అనే లక్ష్యాలతో నిర్వహించబడ్డాయి. మండలస్థాయి పోటీలు: మండలాల పరిధిలోని పాఠశాల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ప్రతి మండలంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడం జరిగింది. మండలాల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు డిసెంబర్ 2, 2024 న నిర్వహించబోయే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొన్నారు.
జిల్లాస్థాయి పోటీలు:ఈ పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్,



మల్కాజిగిరి నందు మధ్యాహ్నం 2 గంటల నుండి ప్రారంభమవుతాయి. పాల్గొనే విద్యార్థులు మధ్యాహ్నం 1:30 గంటల వరకు రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది.జిల్లా విద్యాశాఖ అధికారి ఐ. విజయ కుమారి మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల సృజనాత్మకతను మెరుగుపరచడమే కాకుండా, విద్యా నాణ్యతను పెంపొందించడంలో కీలకమని పేర్కొన్నారు.

# వామపక్షాల పోరాటంతోనే ఫార్మాసిటీ రద్దు



కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 1): వామపక్ష పార్టీల పోరాటంతోనే ప్రభుత్వం ఫార్మాసిటీని రద్దు చేసిందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్, కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, చంద్రయ్య, సతీశ్ అన్నారు. ఆదివారం దుద్యాల మండల పరిధిలోని లగచర్ల, రోటిబండ, పులిచర్లకుంట తండా, హకీంపేట్, పోలెపల్లి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. లగచర్ల ఘటన అనంతరం వామపక్ష పార్టీల ప్రతినిధులు బాధిత కుటుంబాలను, ప్రజలను కలిసి సమస్యలను తెలుసుకొని సీఎం రేవంత్‌రెడ్డికి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దుద్యాల పరిసర గ్రామాల్లో ఫార్మాసిటీని రద్దు చేయాలని, రైతుల నుంచి బలవంతంగా భూములు సేకరించొద్దని సీఎంతో కోరినట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఫార్మాను రద్దు చేస్తున్నట్లు ప్రకటన చేయడం హర్షనీయం అన్నారు. అదే విధంగా లగచర్ల ఘటనలో అమాయక గిరిజనులపై నమోదైన కేసులను ఎత్తేస్తూ విడుదల చేయాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇండస్ట్రీయల్ కారిడార్‌ను కొడంగల్ ప్రాంతంలో ఉన్న 1156 ఎకరాల అసైన్డ్ భూముల్లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి వివరించడం జరిగిందన్నారు. లగచర్ల ఘటనలో అమాయక గిరిజనులపై పెట్టిన కేసులను ఎత్తేస్తూ విడుదల చేయాలన్నారు.

# సీపీఐ నేత బాల మల్లేశ్ హఠాన్మరణం బాధాకరం



కొడంగల్, డిసెంబరు 1 (మేజర్ న్యూస్ ): భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేశ్ హఠాన్మరణం బాధాకరమని రైతు సంఘం జిల్లా కార్యదర్శి జీ.సురేశ్‌కుమార్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం ముగ్దుం భవన్‌లో బాలమల్లేశ్ భౌతిక కాయానికి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల మల్లేశ్ దీర్ఘకాలంగా ప్రజా ఉద్యమాల్లో చెరగని ముద్ర వేశారన్నారు. సీపీఐలో అంచెలంచెలుగా ఎదిగిన ఆయన ప్రజా ఉద్యమాల్లో తనదైన పాత్రను పోషించారని కొనియాడారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో భూ పోరాటంలో మల్లేశ్ కీలక పాత్ర పోషించారన్నారు. పార్టీలో ఏఐఎస్ఎఫ్ నాయకుడిగా, ఆ తర్వాత వివిధ పదవుల నుంచి జీవితం మొత్తాన్ని పార్టీకే అంకితం చేసిన కామ్రేడ్ బాలమల్లేశ్ అన్నారు.

# కుల్కచర్ల పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన సిఐ శ్రీనివాస్ రెడ్డి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 01)ః కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్ ను ఆదివారం పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది పని తీరు, వారి సమస్యలుపై ఆరా తీశారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, స్టేషన్ కేసుల స్థితిగతులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని క్రైమ్ రేటు ను మరింత తగ్గించేందుకు కృషి చేయాలని, కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. నూతనంగా వచ్చిన ముగ్గురు ట్రైనింగ్ ఎస్ఐలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అన్వేష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో గురుకుల బాట



వికారాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 01)ః వికారాబాద్ జిల్లాలో పలు రెసిడెన్షియల్ పాఠశాలను బీఆర్ఎస్వి నాయకులు సందర్శించారు. అనంతగిరిపల్లి, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో అస్తవ్యస్తంగా ఉన్నాయని నాయకులు మండిపడ్డారు. బాలురకు మంచి సౌకర్యాలు కల్పించే వరకు బిఆర్ఎస్వి పోరాటం చేస్తుందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి బడిబాట జిల్లా ఇన్చార్జి జంగయ్య, మాజీ టిఆర్ఎస్వి అధ్యక్షులు మంచినపల్లి సురేష్, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మొరంగపల్లి కృష్ణ ఃఖీఖిృ నాయకులు సురేష్, రాజు,వరుణ్,ఫెరోజు తదితరులు పాల్గొన్నారు.

## పాంబండ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న సిఐ, ఎస్ఐ



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 01)ః కార్తీక మాసం చివరి ఆదివారం, అమావాస్యని పురస్కరించుకొని కుల్కచర్ల మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామిని పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి, కుల్కచర్ల ఎస్ఐ అన్వేష్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక అధికారి సుధాకర్, ఆలయ అర్చకులు పాండు శర్మ పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు




బొంరాస్‌పేట్, డిసెంబరు 1 (మేజర్‌న్యూస్): ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బొంరాస్‌పేట్ జడ్పీహెచ్‌ఎస్‌లో ఆదివారం పునరుత్పాదక ఇంధన వనరులు అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో చౌదర్‌పల్లి, రేగడిమైలారం, బొట్లవనితండా ఆశ్రమ పాఠశాల, బొంరాస్‌పేట్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్‌గౌడ్, అనిల్, కాశయ్య, చంద్రశేఖర్, బాకారం మల్లయ్య, రతన్‌రాజ్, నాగరాజు, సోమ్లా, పూజ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న జిల్లెల్ల రాములు....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన దార సాయమ్మ మృతి చెందారు. ఆదివారం విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి మనోధైర్యం కల్పించారు, తక్షణ సాయంగా కుటుంబ సభ్యులకు మూడు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు, గ్రామంలో ఏ ఆపద వచ్చిన ఆపద్బాంధవుడుల జిల్లెల రాములు తనకు తోచిన సహాయం అందిస్తూ ఆదుకుంటున్నారని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ కొమ్మగోని రవిగౌడ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,దేవాలయ వైస్ చైర్మెన్ శ్యామ్ సుంధర్ రెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు గుమ్మకొండ మహేందర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎముక శ్రీహరి,కుర్వ సంఘం అధ్యక్షుడు చిక్కొండబీరయ్య,నాయకులు పెరుమాల్ల శ్రీశైలం, మొక్తాల బాల్ జంగయ్య,డొక్కా జంగయ్య, పట్టపర్ల సత్యనారాయణ గౌడ్, నాప బీరయ్య,కొమ్మగోని వెంకటయ్య గౌడ్, తోటపల్లి నర్సింహా, తోటపల్లి కృష్ణ,చిక్కొండ శ్రీశైలం, డొక్కా బాలరాజ్,తాడెం లింగం, తాడెం ఆంజనేయులు,మదన శ్రీను,రాచకొండ నరసింహ,గుమ్మక్కొండ ప్రభాకర్, గుమ్మకొండ నిరంజన్, గుమ్మకొండ ఎట్టయ్య, ఎముక జంగయ్య, కుమ్మరి శ్రీను, జమ్ముల కృష్ణ, నాప రమేష్, బోయ యాదయ్య, తదితరులు ఉన్నారు.

## హమాలీలను ఏర్పాటు చేసి వరి కొనుగోలు చేయాలి
## అంబటిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్యుతారెడ్డి



**లింగాల, మేజర్ న్యూస్:** హమాలీలను ఏర్పాటు చేసి వరి కొనుగోలును త్వరితగతిన చేయాలని అంబటిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్యుతారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన పత్రిక ప్రకటనను విడుదల చేశారు. అంబటిపల్లి గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారే తప్ప రైతుల నుండి వడ్లు మాత్రం కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రంలో హమాలీలను ఏర్పాటు చేయకపోవడంతో రైతులు వడ్లను కేంద్రం దగ్గరకు తీసుకుని రావాలంటేనే రైతులు భయపడుతున్నారు పేర్కొన్నారు. హమాలీలు లేనందున వడ్లు జోకడం ఆలస్యం అవుతుందని ఎవరు కూడా సొసైటీ ఏర్పాటు చేసిన కేంద్రం దగ్గరికి వడ్లను తీసుకురావడం లేదన్నారు. రైతుల సంక్షేమం కొరకు ప్రభుత్వము మద్దతు ధరతో పాటు సన్నాలకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ప్రకటించింది గుర్తుచేశారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి హమాలీలను ఏర్పాటు చేసి రైతుల నుంచి వడ్లు కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు. అంబటిపల్లి సింగిల్ విండో సీఈవో పాండును వివరణ కోరగా రైతుల నుండి వరి కొనుగోలు సాగుతున్నదని తెలిపారు. హమాలీల సమస్య పరిష్కరించామని, రైతులు వరి కొనుగోలు కేంద్రాల వద్దకే నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు.

## సీఎం సహాయ నిధి చెక్ అందజేత...



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చెరుకూరు గ్రామానికి చెందిన పురుగుల సాయి కుమార్ కు. మంజూరైన సీ.ఎం సహాయ నిధి. 60 వేల రూపాయల చెక్కును ఆదివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. హైదరాబాదు లో ఆయన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడ లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం సహాయనిధి ఎంతగానో తోడ్పడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాలమల్లేష్ మృతి సిపిఐకి తీరని లోటు

**- రాష్ట్ర సమితి సభ్యులు కె, కేశవులు గౌడ్**



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉద్యమాల కెరటం ఎన్ బాల మల్లేష్ మృతి చెందడం సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే. కేశవులు గౌడ్, మండల కార్యదర్శి వి రవీందర్ లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో కామ్రేడ్ ఎన్ బాల మల్లేష్, చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సి పి ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాలమల్లేష్ గుండెపోటుతో శనివారం సాయంత్రం అకాల మరణం చెందారని వారి మరణం భారత కమ్యూనిస్టు పార్టీ కి తీరని లోటు అని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వామపక్ష భావజాలంతో విద్యార్థి యువజన వివిధ ప్రజా సంఘాల్లో ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజా సమస్యల పైన నిరంతరం పోరాటాలు చేస్తూ ఎర్రజెండానే ప్రజలకు అండ అనే ఆకాంక్షతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను చైతన్య పరచిన గొప్ప ఉద్యమకారుడు అని ఎ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్య్యదర్శిగా, అధ్యక్షుడిగా, ఎ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శిగా, సి పి ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి స్థాయికి చేరారని పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం,పార్టీ కోసమే తమ తుది శ్వాస వరకు పోరాటాలు చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఎస్ శంకర్ గౌడ్ రైతు సంఘం అధ్యక్షులు డి బాలమురళి మండల కార్యదర్శి రవీందర్ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఏ వెంకట్ స్వామి జి శంకర్ బ్రమ్మెందర్ కుమార్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు దేశ మోని అంజి తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేసి రైతు పండగలు చేయాలి. - సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్..



**వెల్దండ మేజర్ న్యూస్ :** రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేసి రైతు పండగలు జరుపుకోవాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రైతులకు రుణమాఫీ. పూర్తిస్థాయిలో చేయకుండా ఆరోగ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం. హామీలు అమలు చేయకుండా రైతు పండగలు ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల హామీలు నెరవేర్చి రైతు పండగలు చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కెసిఆర్ పదేళ్ల పాలల్లో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో. మాజీ ఉపసర్పంచ్ నరసింహ ముదిరాజ్. బిఆర్ఎస్ మండల నాయకులు. ఈదులపల్లి శ్రీను. ప్రసాద్. రామచంద్రయ్య గౌడ్. శ్రీను. రామచందర్. ఉన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా - కాంగ్రెస్ కార్యకర్తకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం



**బిజినపల్లి మేజర్ న్యూస్:** కష్ట కాలంలో పనిచేసిన కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి కార్యకర్తలకు భరోసా కల్పించారు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిజినపల్లి మండలం సాయిని పల్లిగ్రామానికి చెందిన బోయ యాదయ్య కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు బోయ యాదయ్య కొన్ని నెల క్రితం మరణించాడు.. దీంతో తల్లి బోయ రాములమ్మ కు పదివేలు ఆర్థిక సాయం అందజేశారు.. కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.. పిల్లలు క్షణిక ఆవేశంతో తప్పుడు నిర్ణయాలు తీసుకొని మరణిస్తున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు పిల్లలను తల్లిదండ్రులు పెంచి పెద్ద చేస్తే చేతికొచ్చాక దూరం కావడం తల్లిదండ్రులు ఎంత బాధ పడతారో అర్థం చేసుకోవాలని బాధపడుతూ విచారం వ్యక్తం చేశారు. ఏవైనా సమస్యలు వస్తే స్నేహితులతో తల్లిదండ్రులతో, మనకు నచ్చిన వాళ్ళతో ఆ సమస్యను పంచుకొని పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.. మనుషులుగా పుట్టిన మనం ఏదో ఒక రోజు ఈ మట్టిలో కలవాల్సిందే ,బలవంతంగా మరణాలు ఉండొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అవంతి తోపాటు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి - ఇద్దరికీ తీవ్ర గాయాలు





**లింగాల,మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరు తీవ్ర గాయాలపాలైన సంఘటన మండల పరిధిలోని ధారారం గ్రామ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. కోడేరు మండల కేంద్రానికి చెందిన కురువ మల్లయ్య (50) ద్విచక్ర వాహనంపై దారారం గ్రామం మీదుగా లింగాలకు వస్తుండగా,దారారం గ్రామానికి చెందిన అరుణ్, సురేష్ లు లింగాల నుంచి ధారారం గ్రామానికి వెళ్తుండగా రెండు బైక్ లు ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అంబులెన్స్ కు సమాచారం అందించడంతో నాగర్ కర్నూల్ ఏరియల్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మల్లయ్య మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గాయాల పాలైన ఇద్దరు వైద్య చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

## పశు వైద్య శిబిరం విజయవంతం..



**వెల్దండ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కుప్పగండ్ల. తెల్ల పలుగు తాండ లలో పీవీ నరసింహారావు పశు వైద్య విద్యాలయం పశు వైద్య కళాశాల రాజేంద్రనగర్ వైద్య పసివాడి సంవర్ధక శాఖ విజయ డైరీ ఆధ్వర్యంలో ఆదివారం పశు వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జివి రమేష్. ముఖ్యఅతిథిగా హాజరై పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం కుప్పగండ్లలో 68. తెల్ల పలుకుతాండాలో .78పశువులకు. వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా అవసరమాకు మందులు పంపిణీ చేశారు. నేడు మండల పరిధిలోని తిమినోన్ పల్లి.. కోట్ర గ్రామాలలో. పశు వైద్య శిబిరం కొనసాగుతుందని ఈ శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి. శ్యాంసుందర్. శివ. ప్రవీణ్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు ఉదయ్ కుమార్. వెంకటరమణ. కెసిఎస్ రెడ్డి. స్రవంతి. పండిత్ రెడ్డి. విజయ డైరీ పాల సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్. చిన్నయ్య గౌడ్. రవి. పశు వైద్య సిబ్బంది. సురేష్ రెడ్డి. వెంకన్న. నరసింహ. పని చందర్ రెడ్డి. తిరుపతయ్య. శ్రీను. బాలు. సాయిబాబా. విజేందర్. రైతులు తదితరులు పాల్గొన్నారు.

9

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కొకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757